హౌసింగ్ సొసైటీకి ఎవరైనా డబ్బులు అడిగితే

# ఫిర్యాదు చెయ్యండి

## టీఎన్జీఓస్ బాధ్యులు అప్జల్ హసన్, సాగర్ పిలుపు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టీఎన్జీవో హౌజింగ్ సొసైటీ మరియు యూనియన్ ప్రాథమిక సభ్యులను ఎవరైనా సొసైటీకి డబ్బులు అడిగితే సంబంధిత అధికారులకు ఫిర్యాదుచేయాలని టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అప్జల్ హసన్, ఆర్వీఎస్ సాగర్ పిలుపునిచ్చారు. టీఎన్జీవో హౌజింగ్ సొసైటీ పదవీకాలం ముగిసి పర్సన్ ఇంచార్జి నియామకం జరిగిందనీ, ఈ విషయాన్ని గుర్తించాలని వారు కోరారు. ఈ విషయమై శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. హౌజింగ్ సొసైటీ 15 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా రిజిస్ట్రేషన్ లకు సంబంధించి ఎటువంటి అడ్డంకులు లేవు. చనిపోయిన సభ్యుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల పేరు పైన రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సొసైటీ మాజీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు ఎన్ఓసి ల పేరుతో రిజిస్ట్రేషన్ అధికారులతో కలిసి ప్రాథమిక సభ్యుల నుంచి రూ.లక్షల రూపాయలు వసూలు చేస్తున్నట్లు కొంతమంది ప్రాథమిక సభ్యులు టీ ఎన్ జీ ఓ యూనియన్



జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకురావటం జరిగింది. ఈ విషయమై కొంతమంది ప్రాథమిక సభ్యులు టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అప్జల్ హసన్ సాగర్ ల దృష్టికి తీసుకురాగా, ఇకనుంచి సబ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు కానీ ఇతర వ్యక్తులు సదరు సొసైటీ ప్లాట్ ల రిజిస్ట్రేషన్ కొరకు ఎన్ఓసి అడిగితే కోపరేటివ్ శాఖ పర్సన్ ఇంచార్జి శృతి మహంకాళిని న సంప్రదించవల్సిందిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం. సొసైటీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ లో ఎవరైనా సబ్ రిజిస్ట్రార్లు కానీ,మాజీ అధ్యక్షులు కానీ డబ్బులు అడిగిన ఎడల జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ కి ,సహకార శాఖా అధికారులకు మరియు ఎసిబి(అవినీతి నిరోధక శాఖ) అధికారులకు లిఖిత పూర్వకంగా కంప్లైంట్ ఇవ్వగలరు. మరో ముఖ్య గమనిక .. ఏలూరి శ్రీనివాసరావు ఏదైతే ఈరోజు పేపర్ లో సహకార పొదుపు సంఘం నియామకమని ఇచ్చారో, దానికి టీఎన్జీవో హౌజింగ్ సొసైటీకి ఎలాంటి సంబంధం లేదు.అది థ్రిఫ్ట్ సొసైటీ. హౌసింగ్ సొసైటీ తో దానికి ఎటువంటి సంబంధం లేదు కావున ప్రాథమిక సభ్యులు ఎటువంటి గందరగోళానికి గురికావద్దని కోరుతున్నామని టీ ఎన్ జీ ఓ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అప్జల్ హాసన్, ఆర్ వీ ఎస్ సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తలసేమియా చిన్నారులకు

# రక్తదాన శిబిరం

ఖమ్మం, కెరటం న్యూస్

తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని రితన్య ఆసుపత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్ నందు రక్తదాన శిబిరం నిర్వ హించారు. తలసేమియా చిన్నారుల తల్లిదండ్రులు, బంధు వులు, మిత్రులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్‌లు మాట్లాడుతూ మే 7న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా డే నిర్వహిస్తున్నామన్నారు. దానిలో



భాగంగా వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఈ నెల రోజుల పాటు నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా తొలి రోజు రక్తదానం శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 13 సంవత్సరాలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తదితర జిల్లాల్లో తలసేమియాపై సంస్థ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఈ వ్యాదిపై పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో పాటు వ్యాది నిర్మూళనకు సంస్థ నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు. వ్యాదిని నిర్మూలించేందుకు కార్యక్రమాలు చేపడుతూనే చిన్నారులను కాపాడుకునేందుకు రక్తదాన శిబిరాలు, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రక్తదాతలు ముందుకు వచ్చి రక్తం దానం చేయడం ద్వారానే తలసేమియా చిన్నారులు నిశ్చింతగా జీవిస్తున్నారని, దాతలకు తమ సంస్థ రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు పి ఉదయ్‌భాస్కర్, పి.అనిత, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.